విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

పెరిగిన కూరగాయల ధరలు అదుపు చేయాలి
నేడు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెరిగిన కూరగాయల ధరలను అదుపుచేయాలని, ఉప్పు పప్పు ఇతర నిత్యావసర వస్తువులపై జి.ఎస్టీ తీసివేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు అంబేద్కర్ విగ్రహం, విఆర్‌సి సెంటర్ వద్ద నిరసన త కావున శాఖా కార్యదర్శులు , ప్రజా సంఘాల నాయకులు, సభ్యు లందరూ అన్ని వర్గాల ప్రజలు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అరిగెలనాగేంద్ర సాయి ఒక ప్రకట నలో కోరారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి సహస్ర దీపాలంకరణ సేవ

విశాలాంధ్ర-రాపూరు: పెనుశిల లక్ష్మీ నరసిం హ స్వామి వారి 2023 వార్షి క బ్రహ్మో త్సవాల అ నంత రం తొమ్మిది శని వారం సందర్భం గా భక్తులు అధి క సంఖ్యలో విచ్చేయ గా శ్రీవార్లకు ఉదయం 4 గంటలకు అభిషే కం, 10.30 గంటలకు కళ్యా ణో త్సవం, సాయంత్రం 5.30 గంటలకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసిం హ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చర ణలతో మంగళ వాయిద్యం, గిరిజనుల వాయిద్యం నడుమ సహస్ర దీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తుల ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలలో సహాయ కమిషనర్, కార్యనిర్వా హణాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. దీనిలో భాగంగా సాయంత్రం 6 గంటలకు నెల్లూరు జిల్లా వాస్త వ్యులు లావణ్య బృందం వారి. చే అన్నమాచార్య కీర్తనలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా వాస్తవ్యులు వసంత రావు సతీమణి కర్పక వల్లి స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రాజ పోషకు లుగా యాభై వేలు రూపాయలు విరాళంగా సహయ కమిషనర్ , కార్యనిర్వ హణ అధికారి, ఆలయ ప్రధాన అర్చకుల ద్వారా ఆలయ సిబ్బందికి అం దించారు.

టిడిపిలో ఆధిపత్య పోరు

- ముదిరిన ఫ్లెక్సీల వివాదం
- తెలుగు తమ్ముళ్ల బాహాబాహి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గంలో గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ కి చెందిన మాజీ శాసనసభ్యుడు బొల్లినేని రామారావు ఒక వర్గంగా, అదేవిధంగా ఇటీవల నియోజక వర్గంలో పలు సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ టిడిపిలో నాయకత్వం ఎదుట తన విధేయతను చాటుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఒక పార్టీలో అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలో ఏర్పరచుకున్న యువ నాయకుడు కాకర్ల సురేష్ .కాకర్ల సురేష్ బొల్లినేని వర్గాల మధ్య నారా లోకేష్ యువ గళం పాద యాత్ర సందర్భంగా ఉద య గిరి నియోజకవర్గం లోని జలదంకి కొండాపురం తదితర ప్రాం తాలలో ఫ్లెక్సీ ఏర్పాటులో ఇరు వర్గాలకు మధ్యన జరిగిన ఘర్షణ తారాస్థాయికి చేరుకుంది జలదంకి మండలంలో తెలుగు తమ్ముళ్ల గొడవలు బాహా బాహీకి దిగి,కొట్లాటకు దారితీసింది. కొండాపురం మండలం లో కొట్లాట తో పాటు పోలీస్ స్టేషన్లో కేసుల వరకు వెళ్లింది. యువగళం ఈ పరిస్థితులలో ఇవ్వగలం పాదయాత్ర ఆ నియోజకవర్గంలో ఎలా ఉంటుందో వేచి చూడాలన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల లో నాయకత్వంలో సమన్వయ లోపం అధికంగా ఉందని దీని ద్వారా బహిర్గతమైంది.

అసభ్య పదజాలంతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కావలి: సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు. శనివారం కావలి డిఎస్పి వెంకట రమణ ను కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యుల పై వ్యక్తిగతంగా అసభ్యకరంగా ట్విట్టర్లో పోస్టులు పెట్టడం బాధించిందని, పవన్ కళ్యాణ్ సతీమని ని దుర్భాషలాడిన వర్రా రవీందర్ రెడ్డి అనే వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఒక మహిళ పట్ల తీవ్రమైన పదజాలంతో దూషించడం జనసేన నాయకుల, కార్యకర్తల, వీర మహిళల మనోభావాలు దెబ్బ తిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మను వెంకటసుబ్బయ్య, రిషికేష్, ఆలా శ్రీనాథ్, సుధీర్, మంద శ్రీను, పిటు భువనేశ్వర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ మస్తాన్, గాదె నాగార్జున, గాధంశెట్టి రవి, తోకల వెంకటేశ్వర్లు, అమెరి శెట్టి సుబ్బారావు, సాదు మధు సూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

టోల్ గేటు నిర్మాణ పనులకి వర్క్ ఆర్డర్ ఎలా ఇస్తారు?

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాక్షి ఆఫీస్ - వి.పి.ఆర్. విల్లాస్ మధ్యలో నిర్మాణం చేపడుతున్న టోల్ ప్లాజా నిర్మాణాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సందర్శించారు. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో ఈ టోల్ ప్లాజా నిర్మాణం చేపడితే నెల్లూరు నగరంలోకి భారీ వాహనాలు ప్రవేశించి యాక్సిడెంట్ జోన్ గా మారే అవకాశం ఉందన్నారు. 2015లో ఈ టోల్ ప్లాజా నిర్మాణాన్ని ఇక్కడే కట్టాలని ఆలోచన చేసినప్పుడు అన్ని రాజకీయ పార్టీలను, అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటం చేసి అందరి సహాయ సహకారాలతో టోల్ గేట్ ను అడ్డుకున్నామని తెలిపారు. మే నెలలోనే టోల్ గేట్ ఆపేశానని ప్రగల్భాలు పలుకుతున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి జూన్ 21వ తేదీన టోల్ గేట్ నిర్మాణ పనులకి వర్క్ ఆర్డర్ ఎలా ఇస్తారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. స్థానిక పార్లమెంట్ సభ్యులుగా మీరుండి టోల్ గేట్ కి అగ్రిమెంట్ చేసి, వర్క్ ఆర్డరు ఇచ్చి, పది రోజుల నుంచి పనులు జరుగుతుంటే మీకు సమాచారం లేక పోవడం సిగ్గుచేటు అన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టోల్ గేట్ అడ్డుకునేందుకు జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ,స్థానిక పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తో సహా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేసి, ఈ టోల్ ప్లాజా ను అడ్డుకుందామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

వైఎస్ఆర్‌కు మంత్రి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఇడుపుల పాయలోని రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ , సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాళులర్పించారు.

ఎక్కడ అవసరం ఉంటే అక్కడ రోడ్లు, డ్రైన్లు వేస్తాం: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ పరిధిలో ఎక్కడ రోడ్లు, డ్రైన్లు అవసరమో అక్కడ తప్పకుండా వాటిని ఏర్పాటు చేస్తామని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 23వ డివిజన్లోని చలపతి నగర్ లో శనివారం సాయంత్రం జరిగిన గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసరెడ్డి నాయకత్వం వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ 23వ డివిజన్లోని గడపగడపకు కార్యక్ర మంలో పాల్గొన్నప్పుడు పథకాలు సక్రమంగా అందుతున్నాయని స్థానికులు చెప్పడం సంతోషం కలిగించిందని తెలిపారు. ఈ సచివాలయం పరిధిలో రోడ్లు, డ్రైన్ల కోసం 40 లక్షల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పారు. ఇదే విధంగా ప్రతి డివిజన్లోని మూడు సచివాలయాల పరిధిలో 40 లక్షల రూపాయలు చొప్పున వెచ్చిస్తామని చెప్పారు. ప్రతి డివిజన్లో జనరల్ ఫండ్ నుంచి ఐదు నుంచి ఆరు కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, అవినాష్, మోబినా, వైసీపీ నేతలు పాతపాటి పుల్లారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, హరిబాబు యాదవ్, రియాజ్, మేఘనాథ్ సింగ్, సుబ్బారెడ్డి, సూరిబాబు, సురేష్ రెడ్డి, టీవీఎస్ కమల్, వైసిపి జిల్లా మహిళా నేత గౌరీ (కార్పొరేటర్) మల్లు సుధాకర్ రెడ్డి (జడ్పిటిసి) తదితరులు పాల్గొన్నారు.

పసుపుమయమైన తీరప్రాంతం

విశాలాంధ్ర- బిట్రగుంట: టిడిపి యువనేత నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం బోగోలు మండలం లోని తీం ప్రాంత గ్రామాలను పసు పు మయం చేసిం ది. అల్లూరు మండలం ఇసక పల్లినుండి బయ లు దేరిన పాదయాత్ర చెన్నారాయుని పాలెం పంచాయతి పాత పాలెం కూడలి వద్ద బోగోలు మండలంలో ప్రవేశించింది. మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఇతర టిడిపి నాయకులు లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాతపాలెం తాటి చెట్లపాలెం పాత బంగారుపాలెం అల్లిచల బంగారుపాలెం మీదుగా లోకేష్ పాదయాత్ర సాగింది. మత్స్యకార గ్రామాలలోని మహిళలు రోడ్డు పొడవునా నీళ్ల చల్లి ముగ్గులు వేసి పూల వర్షం కురి పించారు. అనంతరం బంగారుపాలెం కోడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన రాత్రిపూట విడిదికి లోకేష్ చేరుకున్నారు. ఆదివారం ఉదయం అక్కడ నుండి బయలుదేరి వడ్డిపాలెం జువ్వలదిన్నె మీదుగా లోకేష్ పాదయాత్ర కావలి మండలంలోకి ప్రవేశించనుంది. ఈ కార్యక్ర మంలో ఆయన వెంట కావలి టిడిపి ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బా నాయుడు బీదగిరిధర్ కావ్యకృష్ణారెడ్డి, గూడూరు మాజీ శాసనసభ్యుడు పాశం సునీల్, జిల్లా టిడిపి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

వాడవాడలా వైయస్ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -ముత్తుకూరు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని పలు చోట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు శనివారం నిర్వహించారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రం లో ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వైసిపి నాయ కులు కార్యకర్తలు కొనియాడారు. మండల కేంద్రంలో వైయస్ విగ్రహానికి పూల మాలవేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకు టూరు లక్ష్మణ్ రెడ్డి, ఎంపీపీ గండ వరపు సుగుణ, ఎంపీటీసీ నవీద్ బాష, వెంకటేశ్వర్లు, సర్పంచ్ బూదూరు లక్ష్మి, నాయకులు ముత్యం గౌడ్, గండవరపు సూరి, మామిడిపూడిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు పద్మనాభ రెడ్డి, గౌస్ బాష లు వైయస్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్ పంపిణీ చేశారు. బ్రహ్మదేవంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మస్తాన్, జమీల్ బాషా, సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పంటపాలెం , దొరువుల పాలెం, పొలం రాజు గుంట లలో జరిగిన వైయస్ జన్మదిన వేడుకలలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మనుబోలు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం వైసీపీ మండల కన్వీ నర్ బొమ్మ రెడ్డిహరి గోపాల్ రెడ్డి, చిట్టమూరు అజయ్ కుమా ర్ రెడ్డి , మనుబోలు ఉప సర్పం చ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, స్థానిక వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలోని మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసినసేవలు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలి పోతాయని మనుబోలు మండల వైసీపీ కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన మనుబో లులో శనివారం బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ భారత దేశంలో సంక్షేమ ప్రదాత ఎవరైనా ఉన్నారంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం కీలకంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవలు అందిస్తున్నారని అన్నారు. మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిన ప్రదాత అన్నారు. 108, 104 అంబులెన్సు, ఫీజు రీయింబర్సుమెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. సర్వేపల్లి లో వ్యవసాయ శాఖ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గం పెద్ద బిడ్డ కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలో పేతానికి అందరం కంకణ బద్దులమై కృషి చేస్తామన్నారు . అనంతరం నెట్ క్యాప్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, ముంగర రవీంద్రారెడ్డి, కిషోర్ నాయుడు, దాసరి మహేంద్ర వర్మ, దువ్వూరు సుధాకర్ రెడ్డి ,గుంజి రమేష్ ,తుపాకుల గిరి వైసీపీ అభిమా నులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండల వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో వైసీపీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మర్రిపాడు లో వైయస్సార్ కాంస్య విగ్రహానికి ఎంపీపీ లక్ష్మీదేవి, కన్వీనర్ సుబ్బిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు మాధవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహనీయులు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదల ప్రాణాలు నిలిపిన మహనీయుడు అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్లి ప్రజల ఆపద్బాంధవుడిగా దేశం గర్వించ దగ్గ నాయకులలో ఒకడిగా, పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిచే గొప్ప నాయకుడిగా కీర్తించబడారని అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలను ముందుండి నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -వరికుంటపాడు: మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజ శేఖర్ రెడ్డి 74వ జయంతి వేడు కలు మండల కేంద్రమైన వరి కుంట పాడు లో ఘనంగా నిర్వ హించారు. వైసిపి సీనియర్ నాయ కులు మండల కన్వీనర్ బాల గురువారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర ల ఆధ్వర్యంలో పార్టీ కార్య కర్తలు అభిమానుల మధ్య కోలా హలంగా జయంతి వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల మదిలో చెరగని ముద్ర వేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి మరువలేని నాయకుడని వారన్నారు.

పవన్ కళ్యాణ్ కుటుంబం జోలికి వస్తే తాట తీస్తాం

- అధికారం ఇచ్చింది సమస్యలు పరిష్కారం చేయడానికి - ప్రజా సమస్యలు పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలా?
- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుదాం -జనసేన నాయకుడు సిద్దు హెచ్చరిక

విశాలాంధ్ర - కావలి: పవన్ కళ్యాణ్ కుటుంబం జోలికి వస్తే తాట తీస్తామని జనసేన నాయ కుడు సిద్దు హెచ్చరిం చారు. కావలి రూరల్ మండలం లో శనివారం జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమంలో సిద్దు మాట్లాడుతూ చేతకానివాడు, వ్యక్తిత్వం లేనివాడు వ్యక్తిగత విమర్శలు చేస్తాడని, సమస్యలపై మాట్లాడలేని సన్నాసులే సంసా రాల జోలికి వస్తారని శ్రీశ్రీ తెలిపారని, నేడు వైసిపి ఫాలోయర్స్ కొంతమంది దానిని ఫాలో అవుతున్నారన్నారు. మేము సంసారాలు, వ్యక్తిగత జీవితాలు తప్ప ప్రజా సమస్యల గురించి మాట్లాడలేము అన్న చందాన వారి ప్రవర్తన సాగుతుందన్నారు. గత రెండు రోజులుగా సామాజిక మాధ్యమాలలో పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై దూషణలు కనపడలేదా? అని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ను ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాలలో అసభ్య ప్రచారానికి అంతే లేకుండా ఉందని, మహిళల విలువ తెలిస్తే ఎవడు ఆ విధంగా మాట్లాడడన్నారు. కుటుంబానికి దూరంగా ఉన్న సన్నాసి వెధవలు ఈ విధంగా మాట్లాడుతారన్నారు. కోట్లాది మంది అభిమానులు కలిగిన పవన్ కళ్యాణ్ ని, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పవన్ కళ్యాణ్ బయటకు వచ్చి సమస్యపై మాట్లాడగానే విష ప్రచారం మొదలు పెడతారన్నారు. ప్రతిరోజు వ్యక్తిగత దూషణ కుటుంబ దూషణ జరుగుతున్నా, స్థిత ప్రజ్ఞతతో, సమాజ శ్రే య స్సు కోసం సహ నం వహిస్తూ ఎంతో పరిణితితో పవన్ కళ్యాణ్ ప్రవర్తిస్తున్నా రన్నారు. ఆయన ఉన్న త గుణానికి పట్టం కట్టే రోజులు దగ్గరలో ఉన్నా య న్నారు. సమాజ శ్రేయస్సుకోసం నిరంత రం తపించే మెగా ఫ్యామిలీ గురించి వారి కుటుంబం గురించి దూషణ చేస్తున్న వారిపై కక్ష సాధించు కోవాల్సిన అవసరం జనసేన పార్టీ కార్యకర్తలు, మెగా అభిమానులకు ఉందన్నారు. ఈ పోస్టులు ఎందుకు పెట్టాం, ఈ విధంగా ఎందుకు మాట్లాడామని పశ్చాతాపం చెందే రోజు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దానికి వందింతలు కష్టపడాల్సిందిగా జన సైనికులకు పిలుపు నిస్తున్నానన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా ఒక తప్పు జరిగినప్పుడు దాన్ని ఖండించక పోయినా అదే ఆ ప్రాంతపు అలవాటుగా మారి వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రజలందరూ వీరి ప్రవర్తనను గమనించి వీరికి తగిన బుద్ధి చెప్పి ప్రజా ప్రభుత్వానికి జనసేనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, విద్యార్థి నాయకులు విజయ్, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, తోట సాయి, మనోజ్, రావినూతల చిన్న, బ్రహ్మయ్య, విజయ్ కృష్ణ, చక్రి, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం
గడపగడపకు మన ప్రభుత్వంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- జలదంకి: ప్ర జా సంక్షేమమే ముఖ్య మంత్రి జగనన్న దేనిని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వ యకర్త మేక పాటి రాజ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని జమ్మల పాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సొసైటీ అధ్యక్షు లు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేశారని, మేనిఫెస్టోలో 95 శాతం పైగా హామీలు అమలు చేస్తున్నా రన్నారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందేలా చూడాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ శ్రీధర్, ఎంఈఓ శ్రీధర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు జీ. తాజుద్దీన్, జిల్లా నేత పాలవల్లి మాలకొండారెడ్డి, సర్పంచులు తమ్మినేని సతీష్ ,రావి ప్రసాద్, నాయ కులు ఇసుక మదన్మోహన్ రెడ్డి కోర్సాటి రామిరెడ్డి, గుమ్మిడి రమేష్, గుర్రం జగ్గయ్య నాయుడు, సురే శేషారెడ్డి, జ్యోతి రామ చంద్రయ్య, దామర్ల దేవదాసు, ఆలూరి లక్ష్మీ నరసారెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర దెబ్బతో వైసీపీ నేతలు, మంత్రులకు ఓటమి భయం
- బీదా రవిచంద్రయాదవ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యువగళం పాదయాత్ర దెబ్బతో వైసీపీ నేతలకు, మంత్రులకు భయం పట్టుకుందని టిడిపి నేత బీదా రవిచంద్రయాదవ్ అన్నారు. 'యువగళం పాదయాత్ర ప్రదే శం లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రయాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొంతబాబాయ్ ని చంపింది ఒకరైతే, తనబాబాయ్ రాజకీయ భవిష్యత్ చంపేసింది మరొకరు..తమ పార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడే ముందు మీ నాయకుడు తల్లికి, చెల్లికి ఏంన్యాయంచేశాడో చెప్పు అనిల్ కుమార్? తండ్రిని, తల్లిని, చెల్లిని దూషించినవారికి మంత్రి పదవు లిచ్చి పక్కనపెట్టుకున్నాడు. ప్రసన్నకుమార్ రెడ్డి హద్దులుమీరిన భాషే అతన్ని వచ్చేఎన్నికల్లో ఓడిస్తుంది.యువగళం పాదయాత్ర దెబ్బతో వైసీపీనేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఓటమి భయం పట్టు కుంది. మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ రోజుకో సవాల్ విసురు తున్నాడు. దమ్ముంటే తనపై పోటీకి రావాలని కనిపించిన వారినల్లా రెచ్చ గొడుతున్నాడు. లోకేశ్ కు సవాల్ విసిరే స్థాయి, సత్తా అనిల్ కుమార్ కు లేవు. లోకేశ్ ను నెల్లూరుసిటీ నియోజక వర్గం నుంచి పోటీచేయాలంటున్న అనిల్ కుమార్, ముందు జగన్మోహన్ రెడ్డిని అక్కడపోటీకి నిలిపాలి. జగన్ నెల్లూరు సిటీ నుంచి బరిలో దిగితే, అతనిపై పోటీచేయడానికి టీడీపీ కార్యకర్త చాలు..శిఖరం లాంటి లోకేశ్ అక్కడ అవసరంలేదు. 200కోట్లు ఖర్చుపెట్టి, నన్నుఓడించడా నికి టిడిపి నేతలు ప్రయత్నిస్తున్నారని అనిల్ కుమార్ ఏడు పులు ఏడుస్తున్నాడు. గతంలో నారాయణను ఓడించానని ప్రగల్భాలు పలికిన అనిల్, ఇప్పుడెందుకు అదే నారాయణపై పోటీకి భయపడుతున్నాడు?' అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో గెలవడానికి, మాజీమంత్రి నారాయణ కంటే ఎక్కువ ఖర్చు పెట్టగల స్తోమత అనిల్ కుమార్‌కు ఉందని ఇప్పటికే నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలకు అర్థమైందన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలే అనిల్ కుమార్ నుంచి తమకు విముక్తి కల్పించాలని లోకేశ్ కు లేఖల రూపంలో మొరపెట్టు కుంటున్నా రన్నారు. గొంతులు కోయడంలో జగన్ రెడ్డి, వైసీపీ నేతల్ని మించిన వారు లేరన్నారు. దేవుళ్ల ముందు ఉత్తుత్తి ప్రమాణాలతో అనిల్ కుమార్ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. అనిల్ కుమార్ ను తాము బలహీనుడిగా చూడటంలేదు. వచ్చేఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికంటే పదింతలు ఎక్కువఖర్చుపెట్టే అనిల్ కుమార్ బలాన్ని తాము గుర్తించాము. టీడీపీనేత అజీజ్ కు నష్టంకలిగింద ని, అతనికి అన్యాయంచేశారని అనిల్ కుమార్ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. గతంలో అజీజ్ మేయర్ గా వైసీపీనుంచి గెలిస్తే, ఆపార్టీనేతల పోరుపడలేక అతను టీడీపీలో చేరాడని ఖురాన్ పేరుతో అవమా నించారు. టీడీపీలోచేరిన అజీజ్ ను తాము గౌరవించాము. పార్టీపరంగా పదవులిచ్చి, అతనిమాటకు విలువిచ్చి నడుచుకు న్నాం. అజీజ్ కు ఎలాన్యాయంచేయాలో మాపార్టీ చూసు కుంటుంది అనిల్ కుమా ర్. నువ్వు అతనిగురించి ఆలోచించకుండా ముందు మీ బాబాయ్ కు ఎలా న్యాయం చేయాలో ఆలోచించు. గొంతులు కోయడంలో జగన్ రెడ్డి, వైసీపీనేతలే నిష్టా తులని తెలుసుకో అనిల్ కుమార్.మా పార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడేముందు, సొంత తండ్రిని, తల్లిని, చెల్లిని తిట్టిన వారికి మంత్రి పదవులిచ్చిప క్కనకూర్చోబెట్టుకున్న జగన్ రెడ్డి బాగోతంపై మాట్లాడు అనిల్ కుమార్. మాపార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడుతున్న అనిల్ కుమార్ ముందు జగన్ నిర్వాకాలపై సమాధానంచెప్పాలని ప్రశ్నించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఏం అర్హత ఉందని జగన్ అతనికి రాజ్యసభ ఇచ్చాడు. గతంలో జగన్ ను తిట్టాడని, ప్రభాకర్ రెడ్డిని అనిల్ కుమార్ వైసీపీలో చేర్పించాడా? యల్లసిరి గోపాల్ రెడ్డిని కాదని, వేమిరెడ్డికి రాజ్యసభ ఇచ్చింది మీస్వార్థంకోసం కాదా? ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్ల మెంట్ ఇన్ ఛార్జ్‌గా ఉంటే, అతన్ని పక్కనపెట్టి, వేమిరెడ్డిని అందలం ఎక్కించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ బాధ్యతలు ఆనం విజయ్ కుమార్ రెడ్డికి ఎందు కు ఇవ్వలేదో సమాధానం చెప్పు అనిల్ కుమార్. బీదమస్తాన్ రావుకి రాజ్యసభ ఇవ్వడానికి, జగన్ రెడ్డి ఎందరి గొంతులు కోశాడో సమాధానం చెప్పు అనిల్ కుమార్ ఆనం రామనారాయణరెడ్డి వైసీపీలో చేరితే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. టీడీపీలోకి వస్తే తప్పంటున్నారు. జగన్ పాదయాత్ర సమయంలో మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, అతనివెంటనడిచాడు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ఎవరూ ఆనాడు జగన్ తో లేరు. అనిల్ కుమార్, జగన్మోహన్ రెడ్డిల రెండునాల్కల ధోరణి ప్రజలకు అర్థమైందన్నారు. తరువాత చంద్రబాబుని చెట్టుకు కట్టేసి కొట్టిస్తాన న్న నిన్ను, ప్రజలు ఎన్నికలబ్యాలెట్ కు కట్టేసి చావ గొట్టారు. ప్రసన్నకుమార్ రెడ్డి నీ బాగోతం, నీ దోపిడీ అంతా ప్రజలకు అర్థమైంది. ఇప్పుడు నువ్వు మాట్లాడే భాషే 2024 ఎన్నికల్లో నిన్ను ఓడిస్తుంది. వైసీపీ నేత లు, ఆపార్టీ నీలిమీడియాకు నిజంగా ధన్యవాదాలు చెబుతున్నాం. 5 కోట్ల ఆంధ్రులంతా తమ భవిష్యత్ నాయకుడు లోకేశ్ అని గుర్తించేలా చేసినందుకు ధన్యవా దాలు చెబుతున్నాం. లోకేశ్ సత్తా, సమర్థత తెలుసుకొని ఇప్పుడు ఆయనపై మీరుచేస్తున్న ఎదురుదాడితో ఆయన మరింత రాటుదేలుతున్నాడు. యువగళం పాదయాత్ర ముగిసేలోపు ప్రజలు వైసీపీప్రభుత్వానికి, జగన్ కు అంతిమ వీడ్కోలు పలకడం ఖాయం.' అన్నారు.

మరణంలేని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి: జడ్పిటిసి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పేదప్ర జల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో మరణం లేని మహానాయకుడు అయ్యా రని జెడ్పిటీసీ ఇంటూరి భారతి అన్నారు. శనివారం మండలంలోని వలేటివారి పాలెంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీ లు వైసీపీ నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా తొలుత వైసీపీ మండలమీడియా అధికారప్రతినిధి పరిటాల వీరాస్వామి, చుండి సచివాలయ కన్వీనర్ ఇరుపని అంజయ్య, అయ్య వారిపల్లి సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, వైసీపీ యువ నాయకులు యాళ్ల శివకుమార్ రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు నలమోతు చంద్రమౌళి,కాకు వెంకటస్వామి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల పక్షపాతి, రైతు పక్షపాతి అయిన దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజలకు అందించిన సేవలు అనిర్వచ నీయమని అన్నారు. జెడ్పిటీసీ ఇంటూరి భారతి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అంటేనే సంక్షేమం గుర్తుకు వస్తుందని అన్నారు. ఆయన మృతి చెంది 14 ఏళ్లు కావస్తున్నా, ఆయన తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి చేసిన కృషి వల్ల తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారన్నా రు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మితా యిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, వైసీపీ మండల జేసీఎస్ కన్వీ నర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, సర్పంచ్ లు ఇరుపని సతీష్, చెన్నెబోయిన ఓబులు కొండయ్య, వింజం వెంకటేశ్వర్లు, చుండి ఎంపీటీసీ చౌడబోయిన యానాది,వైసీపీ నాయకులు యాళ్ల హరిబ్రహ్మ రెడ్డి, యాళ్ల కిషోర్ రెడ్డి,కట్టా హనుమంతురావు,కుంబాల క్రాంతి,నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గురిజాల క్రిష్టయ్య,పరికూటిసంజీవి రెడ్డి,అనుమోలు వెంకటస్వామి, బొమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి,నవులూరి హజరత్తయ్య, మద్దులూరి కొండలరావు, ఎల్ఐ సీ మాల్యాద్రి, పర్రె జగదీష్, లింగాబత్తిన మాల్యాద్రి, దామా వెంకటేశ్వ ర్లు, నత్తా బాబూ రావు, గద్దం మాధవరావు, అనుమోలు లక్ష్మినరసింహం, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త డాక్టర్ వైఎస్సార్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రజలందరికి ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాల సృష్టికర్త, మెట్ట ప్రాంత అభివృద్ధి ప్రధాత, జలయజ్ఞం ద్వారా ప్రాజెక్ట్ ల నిర్మాణంతో రాష్ట్రాన్ని సస్య శ్యామలంగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ 74వ జయంతిని పురస్క రించుకుని ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద గల డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులతో కలసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వేదిక వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి అభిమానులతో పంచుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన పాలనలో ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఎంతో మేలు చేయడంతో చిరస్థాయిగా వారి గుండెల్లో నిలిచిపో యారన్నారు. వైఎస్సార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108 వాహనాలను ప్రారంభించారన్నారు. ఇలాంటి సరికొత్త ఆలోచనలతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. అంతేకాక విద్యార్థులకు అనేక విద్యాకాశాలు కల్పించి ఫీజు రీయంబర్స్ మెంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సైతం తమ వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నారని, ఆ నాడు వైఎస్సార్ వారికి అందచేసిన ప్రోత్సాహంతో ఈనాడు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాముల వుతున్నారని వివరించారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏ విధంగా ప్రజలకు సేవలందించారో ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రి బాటలోనే నడుస్తూ విద్య, వైద్యం, వ్యవసాయాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడు తూ ప్రస్తుతం రాష్ట్ర ప్రజలందరికి అండగా నిలుస్తున్నారని పేర్కొ న్నారు. మెట్టప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు జల యజ్ఞంలో భాగంగా మూడు ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, సోమశిల హైలెవల్ కెనాల్ మూడు సంవత్సరాల కాలంలో పూర్తవుతుందని వివరించారు. మెట్ట ప్రాంతాలకు నీరు అందించేందుకు ప్రాజెక్ట్ లను వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటిని తప్పక పూర్తి చేస్తారని వివరించారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో బస్సుల రాకపోకలను ఆయన ఆర్టీసీ అధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించు కోవడం ఆనందంగా ఉందన్నారు. ఆత్మకూరు ఎంజీఆర్ మున్సిపల్ మెమోరియల్ బస్ స్టేషన్ కు హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు ఏసీ బస్సుల సౌకర్యం కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు వివరించారు.ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరిం చారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని వివరించారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

విశాలాంధ్ర-చిట్రగుంట: బోగోలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలను వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందు పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లువేసిన అనంతరం బజారు కూడలిలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పలువురు నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పలువురు పేదలకు అన్నదానం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షు రాలు మేకల సుజాత, జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, సర్పంచ్ పంది పాటి అనిత, ఎంపీటీసీ సుందరరాజు కౌసల్య, పార్టీ సీనియర్ నాయ కులు తూపిలి పెంచలయ్య, తుమ్మల రమణయ్య, ఉప్పల మాచర్ల, సుంకే మాల్యాద్రి, మేకల శ్రీనివాసులు, గండూరి శ్రీనివాసులు, పలువురు పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాపూరు: ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా రాపూరు లో ఎంఆర్ఓ, ఎంపిడిఓ, పోలీ స్టేషన్ కార్యాలయల వద్దనున్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి రాపూ రు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పెంచలకోన ఆలయ పాలక వర్గ మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, వైసిపి ప్రముఖులు బత్తిన పట్టాభి రామిరెడ్డి, మండల నాయకులు నల్లవద్ది వేంకటర మణారెడ్డి, వ్యవ సాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు, శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహరెడ్డి, కోఆప్ష న్ సభ్యులు సయ్యద్ సయీద్, మండల జెసిఎస్ ఇంచార్జీ డీ.ఎల్. నారాయణరెడ్డి, ఎంపిటీసి పెంచలరె డ్డి, సర్పంచ్ భూపతి జయమ్మ, కృష్ణారెడ్డి, ఎస్ టీ,ఎస్ సి,బిసి, మై నారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, సచివాలయ కన్వీనర్, వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా, మండల మైనారిటీ నాయకు లు డాక్టర్ ఖాదర్ బాషా, కలపాటి మధుసూదన రెడ్డి, సమయం ప్రసాద్, మండల నాయకు లు,సర్పంచ్ లు ఎంపిటీసిలు, పట్టణం నాయకులు, కార్యకర్త లు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నోరు ఒకరి కొకరు తిని పించుకున్నారు.

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ జల యజ్ఞ ప్రదాత, పేదల పెన్నిధి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఏకంగా పథకాలే రూపొందించి అనునిత్యం ప్రజల శ్రేయస్సు గురించే తపించిన రాజన్న, జనం మదిలో ప్రజల మనిషిగా నిలిచారన్నారు. ఆ తండ్రి వారసత్వంగా జగనన్న ఆయన బాటలోనే పేదవారికి, బడుగు బలహీన వర్గాలకు తానున్నానంటూ ఆ రాజన్నపాలననే కొన సాగి స్తున్నార న్నారు. 74వ జయంతి సందర్భంగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలను స్మరిస్తూ చుండి బస్టాండ్‌లోని డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ ఇరుపని అంజయ్య, గృహసార థులు ఇరుపని లక్ష్మీనరసింహం గ్రామ వైసీపీ నాయకులు నల్లబోతుల వెంకట్రావు, గౌరవరపు నాగేంద్ర బాబు, కండె ప్రసాదు, పూలిగుంట రాజేష్ అభిమానులు పాల్గొన్నారు.

డా. వైఎస్సార్ 74 వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ముఖ్యమంత్రి అయిన డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్ర మానికి ఉప కులపతి ఆచార్య జి యం సుందరవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర పటానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ డా. వైఎస్సార్ భౌతికంగా దూరమైన ఆయన చేసిన మంచి పనుల ద్వారా ప్రజలలో ఎప్పటికీ చిర స్థాయిగా నిలిపోతారన్నారు. డా వైఎస్సార్ కలలుగన్న హరి తాంధ్రప్రదేశ్ సాధనకై విశ్వవిద్యాలయం పాత్ర చాలా ముఖ్యమైందని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రిజిస్ట్రార్ ఆచార్య .పి రామ చంద్రా రెడ్డి కోరారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ రెడ్ క్రాస్ వారు నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ప్రారం భించి రక్త దాతల కు ప్రశం సా పత్రాలు అంద చేశారు. 52 యూనిట్ల రక్తాన్ని ఈ రక్త దాన శిబిరం ద్వారా సేక రించారు. చివరిగా వెంకటా చలంలో వున్నా సెయిం ట్ జ్యూడ్ మానసిక వికలాంగుల కేంద్రం సందర్శించి పండ్లు బియ్యం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఆచార్య విజయ ఆనం ద కుమార్ బాబు డీన్ డా. సి హెచ్ విజయ, డిప్యూటీ రిజిస్ట్రార్, డా. సి హెచ్ సాయి ప్రసాద్ రెడ్డి , ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా. జి సుజయ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. కె. సునీత , డా. కె. విద్యా ప్రభాకర్ , ఆచార్య సుజా ఎస్ నాయర్, డా. టి. వీరారెడ్డి, డా. ఆర్ ప్రభాకర్, డా. బి వి సుబ్బారెడ్డి, డా. వెంకట్రాయులు, డా. నీల మణికంఠ డా. హనుమా రెడ్డి, డా. ఉస్సేనయ్య , డా. చెంచు రెడ్డి డా. త్రివేణీ, డా. వై. విజయ, డా. కిరణ్మయి, డా. మేరీ సందీప , డా. శ్రీకన్యా రావు , డా. సాయినాథ్, డా. విజేత, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లో శనివారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి74వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడమే జగనన్న సురక్ష లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం పొదలకూరు మండలం మొగుళ్లూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శిరేవు ముత్యాల రాజు, కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నచిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని అర్హులందరికీ సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ముందుగా వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా? తెలుసుకొని, సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడప వద్దకే ప్రభుత్వ సేవలు అంది స్తున్నట్లు చెప్పారు. మొగల్లూరు సచివాలయం పరిధిలో 350 పైగా సర్వీసులను అందిస్తున్నట్లు చెప్పారు. జగనన్న సురక్షకు అనుసంధానంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సురక్ష శిబిరాల్లో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లతోపాటు వారి సమస్యలను జగనన్నకు చెబుదాం పోర్టల్ లో నమోదు చేస్తూ పరిష్కరించేందుకు చర్యలు చేపట్టమన్నారు. జగనన్నకు చెబుదాం లో నమోదైన సమ స్య స్థితిగతులను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి వివరించి పరిష్కార మార్గం చూపు తున్నట్లు చెప్పారు.అనంతరం ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి, డిఎల్‌డిఓ వసుమతి, ఎంపీడీవో నగేష్ కుమారి, మండల స్థాయి అధికారులు, సచి వాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పా ల్గొన్నారు.

పాదయాత్రలో అందరి చూపు కృష్ణారెడ్డి వైపు

విశాలాంధ్ర - కావలి: నియోజక వర్గంలో జరుగు తున్న నారా లోకేష్ యువగళం కార్యక్ర మం లో ప్రముఖ పారి శ్రామిక వేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారి ట బుల్ ట్రస్ట్ అధినేత కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. శుక్రవారం రాత్రి నియోజక వర్గానికి చేరుకున్న లోకేష్ కు బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలకడమే కాకుండా, పెద్ద ఎత్తున తన అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసి అందరి చూపును ఆకర్షించాడు. శనివారం కూడా లోకేష్ వెంట నడుస్తూ అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందు కు దూ సుకు పోతున్నారు. పాదయాత్ర పూర్తి అయ్యే వరకు పూర్తిగా లోకేష్ కు అండగా ఉండాలని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలనే నిశ్చయంతో పాదయాత్ర లో పాల్గొన్నారు. మంచితనానికి, సహృదయానికి మారుపేరు అయిన కృష్ణారెడ్డి పాదయాత్రలో పాల్గొనడంతో తెలుగుదేశం పార్టీ బలోపేత మవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆదాయం రూ. 10,51,905

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాల కొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవ స్థానం కు 10,51,905 రూపాయల ఆదాయం వచ్చిం దని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 8,200 రూపాయలు, కుంకు మార్చన ద్వారా 24,080 రూ, తలనీలాల ద్వారా రూ.48,525 ఆదాయం వచ్చింది. వాహన పూజల ద్వారా రూ.5,620, ప్రత్యేక దర్శనం ద్వారా 3,00,300 రూపాయలు, స్థల పురాణం ద్వారా రూ.1,020, రూము అద్దెలు ద్వారా రూ.24,620, కవర్లు ద్వారా 8,400 రూపాయలు ఆదాయం సమకూరింది. లడ్డూ ప్రసాదం ద్వారా 2,06,125 రూపాయలు , అన్న ప్రసాదాల ద్వారా 4,13,414 రూపాయలు, ఇతర విరాళాలు 11,601 రూపాయలు మొత్తం 10,51,905 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు. ముప్పాళ్ల నరసింహారావు సతీమణి అనీషా ప్రతి శనివారం జరిగే శాశ్వత అన్నదానంకు ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కు ను ఆలయ కార్య నిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావుకు అందించారు.

పేదవారికి ఐఎఫ్‌సి ఫౌండేషన్ సహాయం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: పేదవారి సహాయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా కందుకూరు పట్టణంలో ప్రతి ఇంటిలో దుస్తులు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించారు. సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ దుస్తులను ఊరి బయట నివాసం ఉండే ప్రాంతాల్లో వృద్ధులకు, పిల్లలకు దస్తులు అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించారు. ఈ కార్యక్రమానికి మేము సైతం అం టూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యు లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షుద్దీన్ పాల్గొన్నారు.

పల్లవోలులో జగనన్న సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం పల్లవోలు పంచాయతీ లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ముందు వైఎస్ విగ్రహా నికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి, జగ నన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చి రాజ కీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోం దన్నారు. అందులో భాగంగా 11 రకాల సేవలను అందిస్తూ సర్టి ఫికెట్లను అధికారులు ఉ చి తంగా అం ద జేస్తారని చె ప్పారు. ఈ కా ర్య క్రమంలో మండల కన్వీనర్ బొర్ర సు బ్బి రెడ్డి, జేసీఎస్ మం డ ల సచివాల కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, గంగినేని బాబు, చంద్ర నారాయ స్వామి, సోషల్ మీడియా కో కన్వీనర్ పొంగూరు సుధాకర్, ఎంపీడీవో మస్తాన్ ఖాన్ , ఆర్ ఐ సురేంద్ర మండల అధికారులు, స్థానిక సచి వాలయ సిబ్బం ది, వైసీపీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంపీ ఆదాల

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 23వ డివిజన్ పదారు పల్లి చలపతి నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు, వైసీపీ రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన వారికి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఆనం విజయ్ కుమార్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పోరాట యోధుడు కుర్రా సవడారెడ్డి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : ప్రజలకి ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ ప్రత్యక్షమై వారి సమస్యలకు అనేక పోరాటాలు చేసిన యోధుడు కుర్రా సవడా రెడ్డి అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. స్థానిక కుర్రా సవడా రెడ్డి స్థూపం వద్ద ఆయన 26వ వర్ధంతి కార్యక్రమం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ ఆనాడు కందుకూరులో సీపీఐ స్థాపించి ప్రజల కోసం అనునిత్యం పోరాడుతూ వారి సమస్యల కోసమే జీవించిన వ్యక్తిగా కుర్రా సవడా రెడ్డి నిలిచారని ఆయన అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై కందుకూరులో సీపీఐ ప్రజా పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కార మార్గంగా పయనిస్తుందని ఆయన అన్నారు. సీపీఐ కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కుర్రా వీరారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి ఒక రూపురేఖలను తీసుకొచ్చి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ఆలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కుర్రా సవడా రెడ్డి అని ఆయన అన్నారు. నాడు ఆయన కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని తాము ముందడుగు వేస్తామని ప్రజా సమస్యల పరిష్కారానికే సీపీఐ పని చేస్తుందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేకాలను నిరసిస్తూ నేడు కందుకూరులో పోరాటాలు చేస్తున్నామంటే అది ఆనాడు సవడారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి పోసిన ప్రాణమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమే ఏకైక మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనందమోహన్, ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు బి మాల్యాద్రి, సీపీఐ శాఖ సభ్యులు ద్రోణాదుల ఆదినారాయణ, స్వర్ణకారుల సంఘం నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మచారి, సీపీఐ నాయకులు నత్త రామారావు, వలేటి కోటేశ్వరమ్మ, కోటేశ్వరరావు, ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జిలాని, మల్లికార్జున పాల్గొన్నారు.

రైతులను ఆదుకుని వ్యవసాయాన్ని బతికించండి

రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ జిల్లా నేత బోలా వినతి

విశాలాంధ్ర -మనుబోలు: రైతులను ఆదుకొని వ్యవసాయ రంగాన్ని బతికించాలని జిల్లా బిజెపి నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం తమ నివాసంలో విశాలాంధ్ర తో మాట్లా డుతూ ఒక్క టమోటా, పచ్చిమిర్చి కే మీరు ఇంతలా ఇబ్బంది పడుతున్నారు. అదే రేపటి రోజు రైతు వ్యవసాయం ను వదిలేసి అందరిలా సాఫ్ట్ వేర్ అంటూ బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, అమెరికా, ఆస్ట్రేలి యా, జపాన్, వంటి రాష్ట్రాలకు, దేశాలకు వలస పోతే మరి వంకాయలు, బీరకాయలు, బెండకాయలు, సొరకాయలు, క్యాలీ ఫ్లవర్, క్యాబేజీ, ఉల్లిగడ్డ, ఎర్రగడ్డ, బియ్యం, బ్యాల్లు, కంది పప్పు, మినపప్పు, గోధుమలు, జొన్నలు, రాగులు, సజ్జలు, మెంతాకు, పలకలాకు, గోంగూర ఇంకా చాలా రకాల పంటలను రైతులు పండించకపోతే ఏమీ తింటారన్నారు? అందుకే రైతులను ఆదుకుని వ్యవసాయాన్ని బతికించాలని కోరారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి: బిటిఎ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి ఓపిఎస్ ను ప్రవేశ పెట్టాలని బహుజన టీచర్స్ అసోసియేషన కందుకూరు డివిజన్ శాఖ కందుకూరు అంబే ద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. సిపిఎస్ రద్దు కోసం ఏపీసిపిఎస్ ఈఏ రాష్ట్ర శాఖ జిల్లా కేంద్రాలలో నిరసన చేయ మని ఇచ్చిన పిలుపులో భాగంగా వారికి మద్దతుగా ఈరోజు కందుకూరులో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శికెమోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను తీసుకు రావాలని కోరారు. సిపిఎస్ రద్దు కోసం హామీ ఇవ్వని రాష్ట్రాలు కూడా ఓపిఎస్ ను ప్రవేశ పెడుతూ నిర్ణయా లు తీసుకున్నాయి. కానీ మన ముఖ్యమంత్రి జిపిఎస్ అనే కొత్త పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టి ఉద్యోగులను ఆ స్కీమ్ లో చేరాలని బలవంతం చేయడం తగదని కోరారు. వెంటనే ఓపిఎస్ ను ప్రవేశపెట్టి లక్షలాది ఉద్యోగ,ఉపాధ్యాయ కుటుం బాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిటిఏ డివిజన్ అధ్యక్షులు అబ్దు ల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లమందయ్య, వివిధ మండల శాఖ బాధ్యులు అంజయ్య, శ్రీనివాసులు, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, గంగయ్య,కె వై కోటయ్య,సి హెచ్ కొండలరావు, హరిబాబు పాల్గొన్నారు.

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం లో ప్రభుత్వ ఆసుపత్రిముందు కందుకూరు పుర పాలక సం ఘం ఆధ్వర్యం లో నూతనంగా నిర్మించిన వాణి జ్య సముదా యంను శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, తహశీల్దార్ మంజునాథ్, సీఐ జివెంకట్రావు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర ను జయప్రదం చేయండి

టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: త్వరలో కందుకూరు నియోజక వర్గంలో జరగనున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పై చర్చించేందుకు వలేటివారి పాలెంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికేందుకు అందరూ తరలిరావాలని నేతలు కోరారు. పాదయాత్రలో భాగంగా, వలేటివారిపాలెంలో బహిరంగ సభ జరుగుతుందని, అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసేలా చూడా లని నేతలు సూచించారు. అనంతరం పాదయాత్ర జరిగే ప్రాంతాలను నేతలందరూ కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నేతలు హాజరయ్యారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి..

అల్లిమడుగు గ్రామస్తుల ధర్నా

విశాలాంధ్ర- బోగోలు: బోగోలు మండ లం అల్లిమడుగు పంచాయతీ ఒకటో వార్డు పరిధి లో గత 10 రోజుల నుంచి నీరు లేక చిన్న పిల్లలకు ఇంటి అవసరాలకు తాగునీరు పశువులకు నీరు లేక గ్రామస్తులు అవస్థలు పడు తున్నారని వెంటనే పరిష్కరించాలని కోరు తూ దళిత సంఘర్షణ సమితి, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం సమర్పించారు. ఎంపీడీవో వారి సమస్యపై స్పందిస్తూ 'శనివారం సాయంత్రంలోపు మీ గ్రామానికి నీళ్లు వచ్చేందుకు ప్రయత్నిస్తాను' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లీ, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, రవణమ్మ, వెంకమ్మ, శ్రీనివాసులు, రఫీ, రమేష్, రియాజ్, కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజన్న గుండె భరోసా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: నెల్లూరు నగర నియోజకవర్గంలోని 3, 4వ డివిజన్ లకు చెందిన ప్రజలకు ఎనెల్ హాస్పిటల్ సహకారంతో సొంతం గా ఏర్పాటు చేయిం చిన రాజన్న గుం డె భరోసా (ఉచి త గుండె వైద్య శిబిరం) కార్యక్రమాన్ని నగరం లోని జాకీర్ హుస్సేన్ నగర్ లో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ నందు నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ ప్రారంభించి, పర్యవేక్షించారు. గుండె భరోసా కార్యక్రమంలో 202 మందికి డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇచ్చారని తెలిపారు. అన్నీ డివిజన్ లకు సంబంధించి ప్రతి వారం నిర్వహించే గుండె భరోసా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు పోలంరెడ్డి లక్ష్మీ ప్రత్యూష, సంక్రాంతి అశ్విని, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఉప్పు రైతులకు అనేక ఇబ్బందులు

టీడీపీ నేత నారా లోకేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కావలి నియోజకవర్గం పర్యటనలో భాగంగా టిడిపి నేత నారా లోకేష్ అల్లూరు ప్రాంతంలోని ఉప్పు రైతులను కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ జగన్ పరిపాలన వచ్చిన తరువాత ఉప్పు సాగు చేస్తున్న రైతులకి కనీస సాయం అందడం లేదు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఉప్పు రైతులను జగన్ ప్రభుత్వం దోచుకుంటుంది. పండించిన ప్రతి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ ఉంది. ఉప్పు కి మాత్రం ఇన్సూరెన్స్ లేదు. వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉప్పు నిలవ చేసుకోవడానికి షెడ్లు ఏర్పాటు చేయాలి. పండించిన ఉప్పు తీసుకు వెళ్ళడానికి రోడ్లు లేవు. ఎన్నో ఏళ్లుగా ఉప్పు సాగు చేసుకుంటున్నాం. తమకు పట్టాలు ఇప్పించాలని కావలి నియోజకవర్గం ఉప్పు సాగు రైతులు కోరారు. లోకేష్ మాట్లాడుతూ150 వ రోజు ఉప్పు రైతులతో సమావేశం కావడం తనకు సంతోషంగా ఉంది. ఉప్పు లేనిదే కూర రుచి ఉండదు. ఉప్పు సత్యాగ్రహం చేసినప్పుడు గాంధీ ఈ ప్రాంతానికి వచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తక్కువ ధరకే ఉప్పు రైతులకి విద్యుత్ అందజేశారు. తాను పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఉప్పు సాగు చేసే పొలాలకు రోడ్లు కూడా వేసాం. జగన్ పాలనలో ఉప్పు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ఉప్పు రైతులను జగన్ కోలుకోలేని దెబ్బతీశాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన ధరకే విద్యుత్ అందిస్తామన్నారు. జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతులు పొలాల వద్దే నిల్వ చేసుకునే విధంగా షెడ్లు నిర్మాణం చేస్తామని, వరదలు, వర్షాలు వచ్చి ఉప్పు రైతులు నష్టపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ కల్పించే అంశం పై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే రోడ్లు వేస్తాం, మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర రైతులకు ఇచ్చినట్టే సబ్సిడీలు అందిస్తాం. ట్రాక్టర్లు, ఇతర పనిముట్లు అందిస్తామన్నారు. ఉప్పు సాగు రైతులకు పట్టాలు ఇచ్చే అంశంపై పార్టీలో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూమి కూడా ఉందని చెబుతున్నారు. దీని పై పూర్తి వివరాలు తీసుకొని స్పందిస్తానని నారా లోకేష్ అన్నారు.

లోకేష్ బాబు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని ప్రసన్న

- టిడిపి నేత చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'లోకేష్ పప్పు కాదు.. వైసిపి నాయకుల తుప్పు వదలగొట్టే నాయ కుడు..లోకేష్ బాబు సమర్థత ఎమిటో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నిరూపించు కున్నాడు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రసన్న తో సహా వైసిపి నాయకులు వ్యక్తిగత దూష ణలు చేస్తున్నారు. లోకేష్ బాబు చేసిన ఆరోప ణ లకు సమాధానం చెప్పలేకే ప్రసన్న, లోకేష్ పై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. హుందా రాజకీ యాలకు పెట్టింది పేరైన కోవూరు రాజకీ యాలను కలుషితం చేసిన ఘనత ప్రసన్నదే అని, నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, పోలంరెడ్డి లు రెండు పార్టీల్లో శాసనసభ్యులుగా ఉన్న టిడిపి ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడే మాత్రమే టిడిపి ప్రభుత్వ సహకారంతో కోవూరులో అభివృద్ధి జరిగిందన్నారు. యువ గళం పాద యాత్రలో భాగంగా, కోవూరు నియోజకవర్గం లోని బుచ్చిరెడ్డి పాలెం లో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ కోవూరు శాసన సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై నిర్దిష్ట మైన ఆరోపణలు చేశారని, ప్రసన్న కుమార్ రెడ్డి ఆ ఆరోపణలకు సమాధానం చెప్పలేక లోకేష్ బాబుపై వ్యకిగత దూషణలకు దిగారు. ఇప్పటికైనా ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తి గత దూషణలు మాని నియోజకవర్గ అభి వృద్ధిపై దృష్టి పెడితే బాగుం టుందని కోవూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ప్రసన్న కుమార్ రెడ్డిని చేజర్ల వెంకటేశ్వరరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశం లో టిడిపి నాయకులు జాన్నాదుల రవి కుమార్, కలికి సత్యనారాయ ణరెడ్డి, ఇంటురు విజయ్ భుధవరపు శివ కుమార్, సోమా గోపాల్ ఉయ్యూరు వేణు, కుక్కంటి గోపాల్, గుంజి శ్రీహరి, ఆజిగంటి రమణయ్య, పడవల అది శేషయ్య, చిలక లూరి నిరంజన్ రెడ్డి, తాళ్లపాక లక్ష్మయ్య, కాకి భగవాన్, పులారాం బాబు సాలపక్షి వినయ్, పూలయ శ్వంత్, మాన్నేపల్లి లిలావర్ధన మన్నెపల్లి పృథ్వీ, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజశేఖర్ రెడ్డికి నివాళులు

విశాలాంధ్ర - కావలి : మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే స్థానిక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేక్ తినిపించారు. అనంతరం కావలి పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ ఆఫీస్ ఎదురుగా గల డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1000 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే చేతులు మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎస్.ప్రసాద్, ఎంపిపి కొండమ్మ, జడ్పిటిసి జంపాని రాఘవులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, జనిగర్ల మహేంద్ర, అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీది ప్రసాద్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బతికుంటే రాష్ట్రం విడిపోయేది కాదు: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా నేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే ఆంధ్ర రాష్ట్రం రెండు ముక్కలుగా విడిపోయేది కాదని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి అభిప్రా యపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా మాగుంట లేఔట్ లోని వైసీపీ కార్యా లయంలోనూ, కరెంట్ ఆఫీస్ సెంటర్ లోనూ ఆయన విగ్రహాలకు శనివారం ఘన నివాళులను అర్పిం చారు. కేకులను కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక ఉమ్మడి రాష్ట్ర చరిత్రను తిరగరాసారని కొనియాడారు. దేశంలో ఏ సీఎం అమలు చేయని జల యజ్ఞం, విద్య, ఆరోగ్యశ్రీ లాంటి అమోఘమైన పథకాలను అమలుచేసి ప్రజల మన్ననలను పొందారని కొనియాడారు. అందుకే వైయస్ చిత్రపటాన్ని ఇప్పటికి కొందరు పూజిస్తున్నారని పేర్కొన్నా రు. ఆయన తనయుడి గా జగన్మోహన్ రెడ్డి మరింత మెరుగ్గా పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతు న్నార న్నారు. ఆయనను కోల్పోయిన బాధ ఒకవైపు, ఆయన తన యుడు సీఎం గా పరిపాలన చేస్తున్న సంతోషం మరో వైపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయ కుమార్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఉప మేయర్ రూప్ కుమార్ యాదవ్, వైసిపి సేవాదళ్ అధ్యక్షుడు మాలెం సుధీర్ రెడ్డి, కార్పొరేటర్లు గౌరీ (వైసిపి మహిళా జిల్లా అధ్యక్షు రాలు), సత్తార్, మూలే విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి మల్ల సుధాకర్ రెడ్డి, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, కోటిరెడ్డి, ఆర్ఎస్ఆర్, రియాజ్, పెంచల్ రెడ్డి, వంశీ, ఏసు నాయుడు, హరి బాబు యాదవ్, సురేష్ రెడ్డి, జీవి ప్రసాద్, మేఘనాద్ సింగ్, జీవన్ ప్రసాద్, పాలకీర్తి రవి, పాశం శ్రీనివాసులు అబూబక్ర్, సూరి బాబు పాల్గొన్నారు.